# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం జన్మదిన వేడుకలు



ఇది కద నిజం,చేవెళ్ల :ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, చేవెళ్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కె.ఎస్. రత్నం జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చంద్రకాంత్ నాయకత్వంలో నవాబుపేట్ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు . చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని రత్నంకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయకులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ మహా నిరసన



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిందని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి రైతులను చిన్నచూపు చూస్తోందని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబర్ 3న ఉదయం 10 గంటలకు పిట్లం అంబేద్కర్ చౌరస్తా వద్ద జుక్కల్ నియోజకవర్గ స్థాయి మహా నిరసన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, మాజీ జడ్పీ చైర్మన్ దాఫేదార్ రాజు, నియోజకవర్గ కార్యక్రమ పరిశీలకుడు భిక్షపతి ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాసరి రమేష్, విజయ్, జొన్న ప్రతాప్ రెడ్డి, జొన్న శ్రీనివాస్ రెడ్డి, నర్సా గౌడ్, జంబిగె హనుమండ్లు, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, నుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సాగునీటి కోసం ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జుక్కల్: రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టుల పనులపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రత్యేక దృష్టి సారించారు. మహారాష్ట్ర, తెలంగాణ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు.

ప్రాజెక్టుల పనుల్లో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి, సాగునీరు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల పొలాలకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# పవన్ నాయకత్వంలో పల్లెల ప్రగతి పరుగులు తీయాలి: కూటమి నాయకులు

**- కుక్కునూరులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలు**



ఇది కద నిజం, కుక్కునూరు: జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కుక్కునూరు మండల కేంద్రంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం కుక్కునూరు ప్రధాన సెంటర్‌లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రాష్ట్ర ప్రగతి కోసం ఆయన మరింతగా కృషి చేయాలని కోరారు. తాను ఎంచుకున్న శాఖకు సంబంధించిన రంగంలో పవన్ కళ్యాణ్ 24 నెలల్లో 19 అవార్డులు సాధించడం గర్వించదగ్గ విషయమని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ తన శాఖతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా ధార్మిక కార్యదర్శి వాడపల్లి లక్ష్మణాచార్యులు, కుక్కునూరు మండల జనసేన ఉపాధ్యక్షులు మోదుంపరపు వెంకన్నబాబు, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు శుభవార్త

**నిజాంసాగర్ నుంచి సాగునీరు విడుదల**



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నిజాంసాగర్: నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు సాగునీటిని విడుదల చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని తోట లక్ష్మీకాంతారావు తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా, సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు**



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా :దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ డే ఏర్పాటు చేయాలి

**బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చందు**



ఇది కద నిజం:మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల అమలులో నిర్లక్ష్యం జరుగుతోందని పేర్కొంటూ, ఆ సిఫారసులను ప్రభుత్వం వెంటనే సమీక్షించి, వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దళితులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక మరియు ఇతర సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. దళితులపై జరుగుతున్న దాడులు, వివక్ష మరియు అన్యాయ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళితుల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటికి వేగవంతమైన పరిష్కారం చూపే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో "ప్రత్యేక దళిత గ్రీవెన్స్ డే"ను ఏర్పాటు చేయాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చందు డిమాండ్ చేశారు. మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు దళితుల ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల ద్వారా నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించే సమర్థవంతమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక గ్రీవెన్స్ డేను ఏర్పాటు చేయాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మిథున్ రెడ్డికి వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఘన స్వాగతం

**వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులు**



ఇది కద నిజం, మదనపల్లె, సెప్టెంబర్ 2: అన్నమయ్య జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (DISHA) సమావేశంలో పాల్గొనేందుకు మదనపల్లెకు విచ్చేసిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పి.వి. మిథున్ రెడ్డికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చిప్పిలి గ్రామం వద్ద ఎంపీ మిథున్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తట్టివారిపల్లెలోని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద 17వ వర్ధంతి సందర్భంగా మిథున్ రెడ్డి , నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి , మాజీ శాసన మండలి సభ్యులు బి. నరేశ్ కుమార్ రెడ్డి తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సాగునీటి రంగాల్లో ఆయన అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. "ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, సంక్షేమమే పాలనకు ప్రాతిపదికగా పనిచేసిన మహానేత వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి." ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకం: తాండ్ర రాజేష్

**- కుక్కునూరులో వైఎస్సార్‌కు ఘన నివాళి**



ఇది కద నిజం, కుక్కునూరు: ఏలూరు జిల్లా కుక్కునూరు మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రధాన కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ మాట్లాడుతూ.. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలు, సంక్షేమ స్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు మాదిరాజు వెంకన్నబాబు, రాయి సత్యనారాయణ, మండల మాజీ అధ్యక్షులు కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల అల్లేషు, యువజన విభాగం మండల అధ్యక్షుడు చేకూరి నవీన్ వర్మ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గాడిద రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాను ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సోడే సాదు, మండల సీనియర్ నాయకులు జక్కం నాగేశ్వరరావు, కుచ్చర్లపాటి చిన్న నరసింహరాజు, మోకరాల సతీష్, నాగుల్ మీరా, కుక్కునూరు టౌన్ ప్రెసిడెంట్ రాయి మధు, కోటేశ్వరరావు, సావిలి ఏసు, వేముల వినయ్, పగిళ్ల అనిల్, ఆది శ్రీను, వెంకన్న, వంశీ, రమేష్, వీరబాబు, సంపత్, సత్యనారాయణ, రవి తదితరులతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





ఇది కద నిజం:జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నాయకులు, అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే పవన్ కళ్యాణ్ వీరాభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషం. ఈ వేడుకల్లో జిల్లేడు చౌదరిగూడ మండల నాయకుడు భూమగళ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జనసేన జెండాను ఎగురవేస్తామని, పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతనానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్, ఎండీ అష్రూఫ్ మాట్లాడుతూ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుపోతామని తెలిపారు. షాద్‌నగర్‌లో జనసేన పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో శ్రీశైలం, శివ జానీ, వరుణ్, నాని, నరసింహ, పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

